Nayi Disha
inform · connect · empower




# మీ పిల్లల జీవితంలో పుస్తక పఠనం యొక్క ప్రాముఖ్యత

# మీ పిల్లలతో కలిసి పుస్తకాలు చదవడం వలన వారి నేర్చుకునే సామర్థ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది.

**A** పుస్తకాల్లోని చిత్రాలు కొత్త పదాలను నేర్పడంలో సహాయపడతాయి.

**B** వాక్య నిర్మాణాన్ని అభ్యాసం చేయడానికి పుస్తకాలు తోడ్పడతాయి.

**C** భావ వ్యక్తీకరణ మరియు సరైన ఉచ్చారణ నేర్చుకునేందుకు  ఒక మంచి మార్గంగా ఉంటాయి.

**D** పదాలను పదేపదే వినడం మరియు చూడడం ద్వారా పిల్లలు సులభంగా నేర్చుకుంటారు.

**E** పుస్తకాలు కలిసి చదవడం వలన ఆనందించడంతో పాటు నేర్చుకునే అవకాశాలను అందిస్తాయి.



© Copyright 2018

# పిల్లల్లో చదివే అలవాటు పెంచే మార్గాలు



## ప్రతిరోజూ చదవండి

### లైబ్రరీలో చేరండి

మీ పిల్లలతో ప్రతిరోజూ చదవడానికి సమయం కేటాయించండి. వీలైతే, లైబ్రరీలో చేరండి.

## చదవడానికి ప్రత్యేక స్థలం ఏర్పరచండి

### ఇంట్లో ఒక చిన్న లైబ్రరీ ఏర్పాటు చేయండి.

ఇంట్లో పుస్తకాలు ఉంచే ఒక ప్రత్యేక ప్రదేశాన్ని ఏర్పాటుచేయండి. మీరు ఇద్దరూ కలిసి అక్కడ కూర్చొని చదవవచ్చు.





## ఇష్టమైన పుస్తకాన్ని ఎంచుకోనివ్వండి

### పిల్లలకు ఎంచుకునే అవకాశాన్ని ఇవ్వండి

మీ పిల్లల ఆసక్తులు మరియు ఇష్టాలను గమనించండి. వారికి నచ్చిన పుస్తకాన్ని వారు ఎంచుకునే అవకాశం ఇవ్వండి.



© Copyright 2018

# చదవడాన్ని సరదాగా మార్చండి

వారాంతపు రోజుల్లో లైబ్రరీ కి వెళ్లడాన్ని అలవాటుగా చేసుకోండి

పుస్తకంలో కనిపించే చిత్రాల్లోని వ్యక్తులు, సంఘటనలు లేదా కార్యకలాపాలను చూపించమని మీ పిల్లలను అడగండి.

పిల్లలకు లైబ్రరీలో ఇష్టమైన పుస్తకం ఉంటే, దాన్ని ఇంటి లోని  లైబ్రరీ కోసం కొనండి.

మందపాటి పేజీలు ఉన్న పుస్తకాలను ఎంచుకోండి, దీనివలన మీ పిల్లలు స్వయంగా పేజీలు తిప్పగలరు.

మీ పిల్లలు ఏదైనా చిత్రం లేదా పదాన్ని చూపిస్తే, వారి ఆసక్తిని అనుసరించి దాని గురించి మాట్లాడండి


© Copyright 2018

# ఆనందం పొందటానికి చదవండి



### మళ్లీ మళ్లీ చదవండి

పిల్లలకు ఒకే విషయాన్ని మళ్లీ మళ్లీ వినడం చాలా ఇష్టం. మీ పిల్లలు ఒకే పుస్తకాన్ని పదేపదే చదవమంటే, ఇష్టమైన ఆ పుస్తకాన్ని మళ్లీ చదవండి.

### భావంతో చదివి ఆనందించండి

భావాల (ఎక్స్ప్రెషన్)తో నాటకీయంగా చదవండి. మీరు చదవడాన్ని ఆస్వాదిస్తున్నారని పిల్లవాడికి చూపించండి.

### ప్రశంసించండి మరియు ప్రోత్సహించండి

చదవడం నేర్చుకోవడానికి మీ పిల్లలు ఎంతో కృషి చేసినప్పుడు ప్రతి దశలో వారిని ప్రశంసించి, ప్రోత్సహించండి. దీని వల్ల ఉత్సాహం మరియు ఆసక్తి పెరుగుతాయి.

### శబ్దాలు మరియు అక్షర భాగాల అనుసంధానం నేర్పండి

చదివేటప్పుడు మధ్యలో ఆగి, ఒకేలా వినిపించే పదాలు(రైమింగ్ వర్డ్స్) లేదా శబ్దాలపై చిన్న ఆటలు ఆడండి. ఇది శబ్దాలను అర్థం చేసుకోవడంలో సహాయపడుతుంది.


© Copyright 2018

## మీ పిల్లల వేగానికి అనుగుణంగా వారితో కలసి చదవండి



మధ్యలో ఆపి ప్రశ్నలు అడగడానికి లేదా మీరు చదివిన దాని గురించి మాట్లాడడానికి పిల్లలకు అవకాశం ఇవ్వండి. పిల్లలకు తెలియని పదాల అర్థాన్ని వివరించండి.

మళ్లీ మళ్లీ వచ్చే వాక్యాలు లేదా రైమ్స్ వద్ద, పదాల వద్ద మీ వేలు ఉంచుతూ, మిగతా భాగాన్ని పిల్లలు పూర్తి చేసేలా వేచి ఉండండి. ఉదాహరణకు ఇలా చెప్పండి:

"వీల్స్ ఆన్ ది బస్సు గో రౌండ్ అండ్ ___"
"జాక్ అండ్ జిల్ వెంట్ అప్ ద ___"

## పదాలను స్పష్టంగా నొక్కి చెప్పడం ద్వారా వాటి వినియోగాన్ని నేర్పండి.



మీ ప్రశ్నలో ముఖ్యమైన పదాన్ని స్పష్టంగా ఉచ్ఛరించండి. ఉదాహరణకు: "రవి ఎక్కడికి వెళ్తున్నాడు?" లో **ఎక్కడికి** అనే పదాన్ని **నొక్కి చెప్పండి**.

కొన్ని సార్లు సమాధానం చెప్పిన తర్వాత, మళ్లీ వెంటనే సమాధానం చెప్పకుండా చిన్న సూచనలు ఇవ్వండి.

ఉదాహరణకు, సమాధానం మొదటి అక్షరాన్ని చెప్పవచ్చు లేదా ఆ పదాన్ని గుర్తు చేసే వాక్యాన్ని చెప్పవచ్చు. ఉదాహరణకు:

"జ" అని చెప్పడం
"అతను బ్రెడ్ మీద ___ తిన్నాడు" అని చెప్పడం
ఇలా చేస్తే పిల్లలు "జామ్" అనే పదాన్ని గుర్తించి చెప్పడానికి ప్రోత్సాహం లభిస్తుంది.


© Copyright 2018

# పుస్తకాలు ఊహాశక్తిని పెంపొందిస్తాయి

## పదాన్ని చిత్రంతో అనుసంధానించండి

పుస్తకంలో ఉన్న వస్తువు పేరును చూపించి, తరువాత ఆ వస్తువును సూచించే చిత్రాన్ని చూపించండి.



## రోజువారీ అలవాటులో చదివే సమయం కేటాయించండి

చదవడాన్ని ఒక ప్రత్యేక సమయంగా మార్చండి. అంతరాయం లేకుండా ఉండేలా చూసుకోండి. ఇష్టమైన కుర్చీలో కూర్చొని కలిసి చదవండి.



## రంగురంగుల మరియు ఆకర్షణీయమైన పుస్తకాలు ఎంచుకోండి

పెద్ద అక్షరాలు ఉన్న, రంగురంగుల చిత్రాలు మరియు ఆసక్తికరమైన బొమ్మలు ఉన్న పుస్తకాలను చాలా పొడవుగా లేనివి ఎంచుకోండి.





© Copyright 2018

# చదవడం ఒక సంభాషణ

## సంఖ్యలు, అక్షరాలు మరియు పెద్ద/చిన్న (ఆంగ్ల) అక్షరాలు

చదివేటప్పుడు, మీ పిల్లలకు అక్షరాలు (పెద్ద,చిన్న ఆంగ్ల అక్షరాలు) మరియు సంఖ్యలను గుర్తించే నైపుణ్యాన్ని అభ్యాసం చేయించండి.

ప్రతి పేజీలో ఉన్న పేజీ సంఖ్యను గట్టిగా చదవండి. దీనివల్ల సంఖ్య ఎలా కనిపిస్తుందో, ఎలా పలకాలో పిల్లలు తెలుసుకోగలరు. ఇది తరువాత సంఖ్యలను చదవడంలో సహాయపడుతుంది.

## ప్రశ్నలు అడగండి, ఆసక్తిని ప్రోత్సహించండి

ఒక పేరా లేదా ఒక పేజీ చదివిన తరువాత ప్రశ్నలు అడగండి. కథలో పాత్ర ఏమి చేస్తోంది?
ఆ పాత్ర ఎక్కడికి వెళ్తోంది? అని అడిగి, పుస్తకంలో చూపించమని చెప్పండి. మీ పిల్లలు సమాధానం చెప్పలేకపోతే, మీరు సమాధానం చెప్పండి.

గుర్తుంచుకోండి , మీరు వారితో కలిసి చదువుతున్నారు అంటే పరీక్షించడం కాదు, నేర్పించడం.



© Copyright 2018

కానీ
గుర్తుంచుకోండి...

# ఒక పుస్తకం కేవలం **పదాల సమాహారం** మాత్రమే కాదు.

పుస్తకాన్ని కేవలం పదసంపద కోసం మాత్రమే ఉపయోగిస్తే, పిల్లలు కథను ఆస్వాదించే సంతోషాన్ని మరియు భాష సహజంగా నేర్చుకునే అవకాశాన్ని కోల్పోతారు.

మీ పిల్లల ఊహాశక్తి మెరుగుపడే అవకాశాన్ని అడ్డుకోవద్దు.


© Copyright 2018

# ఆనందంగా చదవండి

## ఈ విషయ సేకరణ ఉమ్మీద్ మరియు నయీ దిశా సంస్థల సహకారంతో రూపొందించబడింది.

**Ummeed,** meaning 'hope,' is a non-pro t organization set up with the objective of helping children with developmental disabilities or those at high risk for disabilities reach their maximum potential and be included in society.

**Contact Details**
Ummeed Child Development Center – Clinic
Ground Floor, Mantri Pride 1-B,
1/62, N.M. Joshi Marg, Subhash Nagar,
Lower Parel, Mumbai 400 011

Telephone: 022 62488100
Email: info@ummeed.org
Website: www.ummeed.org

**Social Media Coordinates:**
https://w w w.facebook .com/CDC.Ummeed/
https://twitter.com/ummeedcdc
https://www.youtube.com/channel/UCxt4TsgXK-GM-eP2cv12FHJQ
https://w w w.instagram.com/ummeedcdc/

**Nayi Disha Resource Centre**

AN ONLINE INFORMATION RESOURCE
Nayi Disha Resource Centre is an online information resource platform to promote children's development and support families of persons with Intellectual and Developmental Disabilities (IDD).

**Contact Details**
Nayi Disha Resource Centre
Hogwarts, Vindhya - C4, CIE-IIITH, IIIT,
Gachibowli, Hyderabad - 500032.
Telephone: +919381897902, +91 89281 78928

**Email:** contactus@nayi-disha.org
**Website:** www.nayi-disha.org

**Social Media Coordinates:**
w w w.facebook .com/nayidisharesourcecentre
https://twitter.com/NayiDisha_
https://w w w.youtube.com/channel/UCZd1Dpgvq2h9D yY-FHysarIw
https://w w w.instagram.com/nayi_disha/
https://in.linkedin.com/company/nayi-disha-information-resource-centre


© Copyright 2018



ummeed
child development center

Nayi Disha
inform · connect · empower